సాక్షి
పశ్చిమగోదావరి

బుధవారం । 2 । ఆగస్టు । 2023



రంచనుగా పింఛను

మంగళవారం వలంటీర్లు వెతుక్కుంటూ వెళ్లి పింఛను సొమ్మును అందించారు. ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న వారి వద్దకు వెళ్లి పింఛన్ అందజేశారు. 8లో



మెడికల్ కాలేజీలో అడ్మిషన్లు

ఏలూరు ప్రభుత్వ మెడికల్ కాలేజీలో అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. నీట్‌లో ర్యాంకింగ్ ఆధారంగా సీట్ల కేటాయింపు ప్రక్రియ సాగుతోంది. 8లో



ఆకివీడులో చోరీ

ఆకివీడు రైల్వేస్టేషన్ రోడ్డులోని ఓ ఇంట్లో రూ.70 వేల నగదు, 5 కాసుల బంగారు ఆభరణాలు చోరీకి గురయ్యాయి. పుణ్యక్షేత్రాలకు వెళ్లి రాగా ఈ ఘటన చోటుచేసుకుంది. 8లో

ఇంటింటా జగనన్న సురక్ష

ఉమ్మడి జిల్లాలో విజయవంతం

- పశ్చిమలో 6.48 లక్షల సర్టిఫికెట్లు మంజూరు
- ఏలూరు జిల్లాలో 3.89 లక్షల సర్టిఫికెట్లు అందజేత
- రెండు జిల్లాల్లో 12,25,389 కుటుంబాల్ని సందర్శించిన అధికారులు



తాడేపల్లిగూడెంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందచేస్తున్న డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ (ఫైల్)

సాక్షి ప్రతినిధి, ఏలూరు: ధ్రువీకరణ పత్రాల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రజలు తిరిగే రోజులు పోయాయి. వలంటీర్లే ఇంటికి వచ్చి పనులు చేసే రోజులు వచ్చాయి. ఆదాయ, కుల ధ్రువీకరణ సరిఫ్టికెట్లు వంటి 11 రకాల సేవలను జగనన్న సురక్ష పథకం పేరుతో లబ్ధిదారుడి ఇంటి వద్దే అందించే కార్యక్రమం ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో సూపర్ సక్సెస్ అయ్యింది. రెండు జిల్లాల్లో 12,25,389 కుటుంబాల్ని సందర్శించడంతో పాటు 1,140 శిబిరాలను 14 నియోజకవర్గాల్లో నిర్వహించారు. 10,37,914 సర్టిఫికెట్లు రెండు జిల్లాల్లో మంజూరు చేశారు.

ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందాలనే లక్ష్యంతో ఇంటి వద్దే సేవలు అందచేసే వినూత్న కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. జగనన్న సురక్ష పేరుతో జూలై మొత్తం రెండు జిల్లాలోని 14 నియోజకవర్గాల్లో ప్రత్యేక శిబిరాలను నిర్వహించి 11 రకాల ప్రధాన సేవలకు సంబంధించి అర్జీలను స్వీకరించి అక్కడికక్కడే పరిష్కరించారు. జగనన్న సురక్షలో కుల, ఆదాయ, వివాహ, జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు, ఆధార్‌కు మొబైల్ నెంబర్ అనుసంధానం, మ్యూటేషన్ లావాదేవీలు, ఫ్యామిలీ మెంబర్ల సర్టిఫికెట్, పంట సాగుహక్కు పత్రం, కొత్త రేషన్ కార్డులు, హౌస్‌హోల్డింగ్ మ్యాప్ తదితర సేవలు అందించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఒక్క రూపాయి లంచానికి తావులేకుండా ప్రభుత్వం పథకాలు ఇంటి వద్దే అందించారు.

6.18 లక్షల కుటుంబాల సందర్శన

ఏలూరు జిల్లాలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 605 సచివాలయాల పరిధిలో 605 సురక్ష సభలు నిర్వహించారు. దీనిలో 10,671 మంది వలంటీర్లు పాల్గొని 6,18,317 కుటుంబాలను సందర్శించి 11 రకాల ప్రభుత్వ సేవలు వివరించారు. వారి నుంచి అర్జీలు తీసుకుని తక్షణం పరిష్కరించారు. ఏలూరు జిల్లాలో మొత్తం 4,10,280 అర్జీలు స్వీకరించి 3,89,387 సర్టిఫికెట్లను వివిధ సేవలకుగానూ మంజూరు చేశారు. వీటిలో 1,73,329 ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్లు, 1,41,897 ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, 17,661 ఆధార్‌కు మొబైల్ అనుసంధానం, 319 ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్, 2067 కొత్త రేషన్‌కార్డులు, రేషన్‌కార్డుల విభజన, 153 మ్యూటేషన్లు వంటి సేవలకు సంబంధించి సర్టిఫికెట్లు అందచేశారు.

6,48,607 సర్టిఫికెట్ల మంజూరు

పశ్చిమగోదావరి జిల్లాలోని 7 నియోజకవర్గాల్లో 535 గ్రామ,వార్డు సచివాలయాల్లో జగనన్న సురక్ష శిబిరాలు నిర్వహించారు. 6,40,108 కుటుంబాలకుగాను 6,07,072 కుటుంబాలను వలంటీర్లు సందర్శించి 11 రకాల ప్రభుత్వ సేవలు వివరించారు. మొత్తం 6,48,607 సర్టిఫికెట్లను మంజూరు చేశారు. వీటిలో అత్యధికంగా 2,13,429 కుల ధ్రువీకరణ పత్రాలు, 2,09,816 ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, 93 వివాహ ధ్రువీకరణ పత్రాలు, 11,081 ఆధార్ అనుసంధానం, 486 జనన, 575 మరణ ధ్రువీకరణ పత్రాలు, 250 మ్యూటేషన్లు, 422 కుటుంబ సభ్యుడి ధ్రువీకరణ పత్రాలు, 61,935 పంటసాగు హక్కు కార్డులు, 2487 కొత్త రేషన్‌కార్డులు అందించారు.

పారదర్శకంగా ప్రభుత్వ సేవలు



సురక్ష కార్యక్రమం ద్వారా ప్రభుత్వ సేవలు మరింత పారదర్శకంగా ప్రజలకు అందించే కార్యక్రమం జిల్లాలో పూర్తి స్థాయిలో విజయవంతమైంది. అర్హులందరూ పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు. 605 సభలు నిర్వహించాం.

–ప్రసన్న వెంకటేష్, ఏలూరు జిల్లా కలెక్టర్

535 శిబిరాలు నిర్వహించాం



ప్రభుత్వ సేవలకు సంబంధించి పూర్తి సంతృప్తి లక్ష్యంగా జగనన్న సురక్ష కార్యక్రమం జిల్లాలో నిర్వహించాం. 535 శిబిరాలు నిర్వహించి 6,48,607 మందికి వివిధ రకాల సర్టిఫికెట్లను అందించాం.

– పి.ప్రశాంతి, పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్

అధికారుల చుట్టూ తిరిగే పని లేదు



గతంలో మా పిల్లలకు సర్టిఫికెట్ కోసం కార్యాలయాల చుట్టూ తిరిగాను. ఓ వ్యక్తికి రూ.100 ఇచ్చి దరఖాస్తు పూర్తి చేయించి ఇస్తే.. వారంరోజుల తర్వాత వచ్చి తీసుకో అన్నారు. ఇప్పుడు అలా లేదు. వలంటీర్ మా ఇంటికి వచ్చి మీకు ఏం కావాలని అడిగాడు. వాళ్లే సర్టిఫికెట్ తెచ్చి ఇచ్చారు. నాలాంటి పేదలకు ఇలాంటి పాలనే కావాలి.

–చొదిమెళ్ల నాగమణి, ఏలూరు మండలం

ప్రభుత్వ సేవలు బాగున్నాయి



జగనన్న సురక్ష పథకం నాలాంటి పేదలకు వరం. మాది బుట్టాయగూడెం మండలంలోని అచ్చియ్యపాలెం గ్రామం. మాకు సర్టిఫికెట్లు అవసరమైతే సుమారు 8 కిలోమీటర్లు ప్రయాణం చేసి తీసుకోవాలి. జగనన్న సురక్షలో కేవలం 3 రోజుల్లోనే కుల ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు.

– పొనక్ల ఈశ్వరమ్మ, అచ్చియ్యపాలెం, బుట్టాయగూడెం

6 ఏళ్ల తర్వాత రేషన్ కార్డు



గత 6 ఏళ్లుగా రేషన్‌కార్డు లేక ఇబ్బందులు పడ్డాను. ఇప్పుడు జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా నాకు రేషన్‌కార్డు అందించారు. గతంలో అనేకసార్లు దరఖాస్తు చేసుకున్నప్పటికీ రేషన్‌కార్డు రాలేదు. ఈ కార్యక్రమం ద్వారా అందడం ఆనందంగా ఉంది.

– సాల్వ రమాదేవి, 19వ వార్డు, భీమవరం

రెండు రోజుల్లోనే ఆరోగ్యశ్రీ కార్డు



జగనన్న సురక్ష ద్వారా ఆరోగ్యశ్రీ కార్డుకు దరఖాస్తు చేసుకున్నాను. రెండు రోజుల్లోనే కార్డు అందించారు. ఇంత వేగంగా ఆరోగ్యశ్రీ కార్డు అందుతుందని ఊహించలేదు. గతంలో ఆరోగ్యశ్రీ కార్డు లేక ఆసుపత్రికి వెళ్లి డబ్బులు ఖర్చు చేసుకుని వైద్యం పొందాల్సి వచ్చేది.

–దాలబోయిన లక్ష్మి, 24వ వార్డు, భీమవరం

డిపార్ట్‌మెంటల్ పరీక్షల నిర్వహణపై సమీక్ష



పరీక్షల నిర్వహణపై అధికారులతో సమీక్షిస్తున్న డీఆర్వో కృష్ణవేణి

సాక్షి, భీమవరం: ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే సర్వీస్ డిపార్ట్‌మెంటల్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి కె.కృష్ణవేణి అధికారులకు సూచించారు. మంగళవారం జిల్లా కలెక్టరు కార్యాలయం డీఆర్వో చాంబర్లో ఏపీపీఎస్సీ అధికారులు, పోలీసు, విద్యుత్, వైద్య శాఖ, పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, లైజన్ అధికారులతో పరీక్షల నిర్వహణపై సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆమె మాట్లాడుతూ సర్వీస్ డిపార్ట్‌మెంటల్ పరీక్షలు పెదతాడేపల్లిలో శ్రీ వాసవి ఇంజనీరింగ్ కళాశాల, శశి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొత్తం 851 మంది వివిధ శాఖల అభ్యర్థులు హాజరవుతారని ఆమె తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలుచేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. దివ్యాంగులు, గర్భిణులు ఉంటే వారికి గ్రౌండ్ ఫ్లోర్‌లో పరీక్షలు రాసేలా ప్రత్యేక ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో ఏపీపీఎస్సీ సహాయ కార్యదర్శి టిఎస్ రాజగోపాల్, పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, లైజన్ ఆఫీసర్లు, పోలీస్, విద్యుత్, హెల్త్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

వృద్ధాప్యంలో అంధత్వంతో అప్రమత్తంగా ఉండాలి

ఏలూరు (ఆర్ఆర్‌పేట): పెద్ద వయసులో ఏర్పడే తాత్కాలిక అంధత్వంతో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రి నేత్ర వైద్య విభాగం వైద్యాధికారి పీ.మల్లికార్జున రాజు తెలిపారు. మంగళవారం స్థానిక జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కళ్ళలో శుక్లాలు ఏర్పడడం సహజమని, ఒక కంటికి శుక్లం ఏర్పడిన తరువాత రెండో కంటికి కూడా శుక్లం ఏర్పడే వరకూ కొంతమంది వైద్యులను సంప్రదించడం లేదన్నారు. అలాంటి వారు తాత్కాలిక అంధత్వంతో బాధపడుతున్నారన్నారు. ఈ పరిస్థితి గతంలో కేవలం ఏజన్సీ ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన లేమి కారణంగా ఏర్పడేదని, ఇటీవల పట్టణ ప్రాంతాల ప్రజల్లో సైతం శుక్లాలపై అవగాహన ఉండడంలేదన్నారు. శుక్లాలు ఏర్పడితే కంటి చూపు మందగించి జీవన ప్రమాణం తగ్గుతుందన్నారు. శుక్లాలు ఉన్న వారు సంప్రదిస్తే జగనన్న కంటి వెలుగు పథకంలో ఉచితంగా శస్త్రచికిత్స చేసి చూపు ప్రసాదించవచ్చన్నారు. జగనన్న కంటి వెలుగు పథకంలో ఈ ఏడాది జూలై చివరి వరకూ 638 మందికి శస్త్ర చికిత్సలు చేశామన్నారు.

జగనన్న సురక్షలో 2వ స్థానం

జిల్లా కలెక్టర్ ప్రశాంతి



సాక్షి, భీమవరం: జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు అవసరమైన సర్వీసులు అందజేయడంలో జిల్లా రాష్ట్రంలో రెండో స్థానంలో నిలిచిందని కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. భీమవరం కలెక్టరేట్ స్పందన సమావేశ మందిరంలో మంగళవారం జగనన్న సురక్ష, లంక గ్రామాల్లో వరదలు, ఓట్ల నమోదు, జగనన్నకు చెబుదాం అంశాలపై మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 535 గ్రామ వార్డు సచివాలయాలలో 16 విడతలుగా జగనన్న సురక్ష గ్రామసభలు నిర్వహించామన్నారు. సురక్ష కార్యక్రమం ద్వారా 2,13,429 కుల ధ్రువీకరణ పత్రాలు, 2,09,816 ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, 93 వివాహ ధ్రువీకరణ పత్రాలు, 11,551 ఆధార్‌కు ఫోన్ నెంబర్ అనుసంధానం, 486 జనన ధ్రువీకరణ పత్రాలు, 575 మరణ ధ్రువీకరణ పత్రాలు, 250 మ్యూటేషన్ లావాదేవీలు, 422 కుటుంబ సభ్యుడి ధ్రువీకరణ పత్రాలు, 61,937 సీసీఆర్సీ కార్డులు, 2,847 కొత్త, వేరు చేసిన రైస్ కార్డులు, 388 హౌస్ హోల్డ్ మ్యాపింగ్ విభజన, 1,46,813 ఇతర ధ్రువీకరణ పత్రాలు అందజేయడం చేశామన్నారు. జిల్లాలోని యలమంచిలి, ఆచంట, నరసాపురం మండలాల్లోని లంక గ్రామాలకు బోట్ల ద్వారానే కావాల్సిన సేవలు అందజేస్తున్నామన్నారు. రానున్న రెండు, మూడు రోజులు పునరావాస కేంద్రాలు కొనసాగిస్తామని చెప్పారు. పునరావాస కేంద్రాల నుంచి వెళ్లే సమయంలో ప్రతి కుటుంబానికి రూ.2,000 చొప్పున జమ చేస్తామన్నారు. నీరు తొలగిన గ్రామాల్లో పెద్ద ఎత్తున పారిశుధ్య కార్యక్రమాలు చేపడుతున్నారు. 65 మెట్రిక్ టన్నుల పశువుల దాణా సిద్ధంగా ఉందని తెలిపారు. ఏటిగట్టు పటిష్టతకు ప్రతిపాదనలను సిద్ధం చేసి పంపామన్నారు. ఓట్ల నమోదులో అపోహలకు తావు లేదని, నమోదు ప్రక్రియ పకడ్బందీగా జరుగుతుందన్నారు. ఏదైనా ఆరోపణలు వచ్చినప్పుడు వాస్తవాలు అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు.

పునరావాస కేంద్రాలు కొనసాగిస్తాం

భీమవరం (ప్రకాశంచౌక్): వరద తాకిడికి గురైన లంక గ్రామాల్లో అవసరమైతే మరో రెండు రోజులు పాటు పునరావాస కేంద్రాలు కొనసాగిస్తామని కలెక్టర్ పి.ప్రశాంతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నరసాపురం, యలమంచిలి, ఆచంట మండలాల్లో 30 లోతట్టు గ్రామాలు ముంపునకు గురయ్యాయన్నారు. ఆయా గ్రామాల్లో 6,011 కుటుంబాలు ఉండగా, 18,306 మంది నివసిస్తున్నట్లు తెలిపారు. యలమంచిలిలో ఒకటి, ఆచంటలో 12 మొత్తం13 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశామని, 124 మంది గర్భిణులు, 127 మంది పిల్లల తల్లులను సురక్షిత ప్రాంతాలకు తరలించడంతో పాటు, 25 మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేశామన్నారు. నేటి వరకు 1,246 కుటుంబాలకు నిత్యావసరాలు అందజేశామన్నారు. మంగళవారం సాయంత్రం నాటికి ఒక్కొక్కరికి ఐదు కేజీలు చొప్పున 311.50 క్వింటాళ్ల బియ్యం, ప్రతి కుటుంబానికి కేజీ చొప్పున కందిపప్పు, లీటర్ పామాయిల్ పంపిణీ చేసినట్లు చెప్పారు. ఉల్లిపాయలు, బంగాళదుంపలు, వంకాయలు కేజీ చొప్పున 686 కుటుంబాలకు, పచ్చిమిర్చి పావు కేజీ చొప్పున 172 కుటుంబాలకు పంపిణీ చేశామన్నారు. 65 మెట్రిక్ టన్నుల పశువుల దాణా సిద్ధంగా ఉంచినట్లు చెప్పారు. ఇంత వరకు యలమంచిలి మండలంలో 25 మెట్రిక్ టన్నులు పంపిణీ పూర్తయిందన్నారు. పెనుగొండ మండలంలో 12 మెట్రిక్ టన్నులు, ఆచంట మండలంలో 28 మెట్రిక్ టన్నులు పశువుల దాణా పంపిణీ చేసినట్లు తెలిపారు. శనివారం 50 వేల వాటర్ ప్యాకెట్లు, ఆదివారం 90 వేల వాటర్ ప్యాకెట్లు, సోమవారం 75 వేల వాటర్ ప్యాకెట్లు సరఫరా చేసినట్లు చెప్పారు. 292.52 కిలోమీటర్ల మేర రోడ్లు దెబ్బతిన్నాయని, వాటిలో 76.70 కిలోమీటర్ల స్టేట్ హైవేలు, 214.82 కిలోమీటర్ల జిల్లా రహదారులు ఉన్నాయన్నారు. ముంపునకు గురైన ప్రాంతాల్లో ప్రజలు ఇబ్బంది పడకుండా అన్ని ఏర్పాట్లు కొనసాగుతున్నాయన్నారు. బియ్యం, నూనె, నిత్యావసరాలు, మంచినీళ్ల ప్యాకెట్లు అందజేస్తున్నామన్నారు. ప్రతి కుటుంబానికి నిత్యావసరాలు అందేలా చూడాలని అధికారులను ఆదేశించామన్నారు.

శాంతించిన గోదావరి

- వరద నుంచి తేరుకున్న ముంపు గ్రామాలు
- శిబిరాల కొనసాగింపు, ముమ్మరంగా సహాయ చర్యలు



ఆచంట మండలం పుచ్చలంకలో వరద ముంపును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు

యలమంచిలి: గోదావరి శాంతించింది. గోదావరి పై భాగంలో నీరు బాగా తగ్గడంతో యలమంచిలి మండలంలోని ముంపు గ్రామాలన్నీ వరద నుంచి తేరుకున్నాయి. అయితే కనకాయలంక కాజ్‌వే మీద నుంచి ఇంకా వరద నీరు పారుతుంది. దీంతో ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా ఏర్పాటు చేసిన ఇంజిన్ పడవలు మంగళవారం కూడా కొనసాగించారు. మిగిలిన గ్రామాలలో వరద నీరు పూర్తిగా తగ్గడంతో గత మూడు రోజులుగా ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాలను మూసివేశారు. వరద ముంపునకు గురయిన 13 గ్రామాలలోని ప్రజలకు కూరగాయలు పంపిణీ ముమ్మరంగా సాగుతుంది.

వలంటీర్ ఆధ్వర్యంలో పంపిణీ

వరద ముంపునకు గురయిన లంక గ్రామాలలో వలంటీర్ల ఆధ్వర్యంలో సహాయ కార్యక్రమాలు వేగంగా సాగుతున్నాయి. వరద బాధితులకు కూరగాయలు, పాడి రైతులకు పశుగ్రాసం పంపిణీలో వలంటీర్లు చురుగ్గా ఉన్నారు. ముంపునకు గురయిన 13 గ్రామాలలో 4,735 కుటుంబాలు వరద ప్రభావానికి గురయినట్లు అంచనా వేశారు. వారిలో సుమారు మూడు వేల కుటుంబాలకు మంగళవారం సాయంత్రానికి కూరగాయల పంపిణీ పూర్తయినట్లు తహసీల్దార్ మాతా సునీల్‌కుమార్ చెప్పారు. ఒక్కో కుటుంబానికి 25 కిలోల బియ్యం, కిలో కందిపప్పు, లీటరు పామాయిల్, కిలో ఉల్లిపాయలు, కిలో బంగాళదుంపలు, కిలో వంకాయలు, పావుకిలో పచ్చిమిర్చి అందజేశారు. ప్రభుత్వ సాయంపై వరద బాధితులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో బియ్యం, పామాయిలు, కందిపప్పు, ఒక రకం కూరగాయ ఇచ్చి చేతులు దులుపుకునే వారని అది కూడా వరద పూర్తిగా తగ్గాక ఇచ్చేవారని కనకాయలంక గ్రామానికి చెందిన పులి కాశీ, నెల్లి ఆనందరావు, చిట్టిబాబు చెప్పారు.

బాధితులకు అండగా ప్రభుత్వం

పోడూరు: వరదముంపు బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉందని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. ఆచంట మండలంలో వరద ముంపులో ఉన్న అనగారలంక, పల్లిపాలెం, పుచ్చలంక, నేతలవారిపాలెం, నాగుల్లంక, నక్కిడిలంక, పెదమల్లం లంక గ్రామాల్లో మంగళవారం ఆయన పర్యటించి వరద ముంపును పరిశీలించారు. పునరావాస కేంద్రాల్లో బాధితులకు భోజన సదుపాయం, తాగునీరు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులు, ప్రభుత్వ సిబ్బందితో మాట్లాడుతూ వరద ముంపు బాధితులకు మనోధైర్యాన్నిచ్చేలా సేవలు అందించాలని, భోజనం, తాగునీటి సదుపాయాలు, పునరావాస కేంద్రాలకు సరుకుల పంపిణీలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలన్నారు.

28 టన్నుల పశువుల దాణా పంపిణీ

పశుసంవర్ధకశాఖ అధికారులు లంక గ్రామాల్లో రైతులకు 28 టన్నుల సంపూర్ణ సమీకృత పశువుల దాణాను ఉచితంగా అందజేశారు. పలు గ్రామాల్లో ఎమ్మెల్యే శ్రీరంగనాథరాజు చేతులమీదుగా దాణా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని లంక గ్రామాల్లో దాదాపు 1400 పశువులకు సరిపడా సంపూర్ణ సమీకృత దాణా రైతులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు.



యలమంచిలి మండలం పెదలంకలో కూరగాయలు పంపిణీ చేస్తున్న వలంటీర్లు



నరసాపురం వలంధర్ రేవులో తగ్గిన వరద

తగ్గిన గోదావరి వరద ఉధృతి

నరసాపురం రూరల్ : నరసాపురం ప్రాంతంలో వరద ఉధృతి మంగళవారం కొంత తగ్గింది. వరద తగ్గుముఖం పట్టినా రెవెన్యూ, పోలీసు యంత్రాంగం ఏటిగట్ల వద్ద గస్తీని నిర్వహిస్తునే ఉన్నారు. నరసాపురం తహసీల్దార్ ఫాజిల్ పాతనవరసపురం, కొత్తనవరసపురం, పట్టణంలోని పొన్నపల్లి తదితర ప్రాంతాలను సందర్శించారు. శానిటేషన్ పనులు ముమ్మరం చేయాలని పంచాయతీ సిబ్బందిని డీఎల్‌పీవో ఆదేశించారు. పొన్నపల్లి, పాతనవరసపురం ఎస్టీ కాలనీల్లో వైద్య శిబిరాలు కొనసాగిస్తున్నారు. పాతనవరసపురం అమ్మవారి గుడివద్ద, ఎస్టీ కాలనీకి వెళ్లే ప్రధాన రహదారి మంగళవారం సాయంత్రానికి ఇంకా ముంపులోనే ఉంది. పొన్నపల్లి సరిపల్లి కాలనీ, సీమోను చర్చి తదితర ప్రాంతాల్లో చేరిన వరదనీరు పూర్తిగా తగ్గాలంటే మరో రెండు రోజులపైనే పడుతుందంటున్నారు. వరద పూర్తిగా తగ్గక పోవడంతో పంటు రాకపోకలు ఇంకా పునరుద్ధరించలేదు. వరద తాకిడికి గోదావరి మధ్యలో మత్స్యకారులు ఏర్పాటు చేసుకున్న వలకట్లు కొట్టుకుపోయాయని మత్స్యకారులు వాపోతున్నారు. మండలంలోని లక్ష్మణేశ్వరం, దర్భరేవు, రాజుల్లంక, మత్రితిప్ప, బియ్యపుతిప్ప తదితర అన్ని ప్రాంతాల్లో వరద ఉధృతి తగ్గడంతో ప్రజలు, రైతులు ఊపిరి పీల్చుకున్నారు.

న్యూస్‌రీల్

రైల్వే గేట్‌మ్యాన్ చొరవతో తప్పిన ముప్పు



శృంగవృక్షం రైల్వే గేటు లోపల ప్రయాణికులు ఉండిపోయిన దృశ్యం

పాలకోడేరు: రైల్వే గేట్‌మ్యాన్ చొరవతో మంగళవారం ప్రయాణికులకు పెద్ద ప్రమాదం తప్పింది. భీమవరం–పాలకొల్లు జాతీయ రహదారిలో శృంగవృక్షం వద్ద రైల్వే గేట్ ఉంది. ఈ గేటు తరచూ మొరాయిస్తోంది. ఎన్ని సార్లు మరమ్మతులు చేసినా ఫలితం లేదు. మంగళవారం పాలకొల్లు వైపు గేటు తెరచుకుని, భీమవరం వైపు గేటు తెరుచుకునేందుకు కొంత సమయం పట్టింది. దీంతో పట్టాలపై ట్రాఫిక్ జామ్ అయ్యింది. దాదాపు 20 నిమిషాలు గడిచినా ట్రాఫిక్ క్లియర్ అవ్వలేదు. ఈ లోగా ఎక్స్‌ప్రెస్ రైలుకు వస్తుండడంతో గేటు మూయాల్సిన పరిస్థితి. పట్టాల మీద వాహనదారులు నిలిచిపోయారు. దీంతో రైల్వే గేట్‌మ్యాన్ కిందకు దిగి వచ్చి వాహనదారులను బతిమాలి అతి కష్టం మీద పట్టాల మీద నుంచి వాహనాల్ని పక్కకు తప్పించి గేటు వేయడంతో పెద్ద ముప్పు తప్పింది. దీంతో అందరూ ఊపిరి పిల్చుకున్నారు. రైల్వే గేటుకు శాశ్వత మరమ్మతులు నిర్వహించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

జీవన ఎరువులతో సాగుకు మేలు

ఉండి: వరిసాగులో రసాయ ఎరువుల వాడకాన్ని తగ్గిస్తే రైతులకు, ప్రజలకు, పర్యావరణానికి మంచిదని కేవీకే సేద్య విభాగ శాస్త్రవేత్త డాక్టర్ పీ.వినయలక్ష్మీ, ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.మల్లికార్జునరావు మంగళవారం తెలిపారు. ప్రస్తుతం రైతులంతా వ్యవసాయంలో అధికంగా రసాయన ఎరువులు వాడుతున్నారని దీనివల్ల పర్యావరణానికి, భూమికి చాలా హాని కలుగుతుందన్నారు. సాగులో మొక్క పెరుగుదలకు అవసరమైన సూక్ష్మ జీవులు, హార్మోన్‌లు, పోషక పదార్థాలు వంటివి జీవన ఎరువుల ద్వారానే లభిస్తాయన్నారు. రసాయన ఎరువులు వాడితే సాధారణ పోషకాలు పంటకు అందకపోవడంతో పంట ప్రమాదంలో పడుతుందన్నారు. జీవన ఎరు వులు సహజసిద్ధమైనవని పర్యావరణానికి హాని కలుగకుండా ఆరోగ్యానిస్తాయని అన్నా రు. జీవన ఎరువులు వాడితో రైతులకు సాగు ఖర్చులు కూడా తక్కువ అవుతాయన్నారు. అజొల్లా, అజొల్లా స్పైరిల్లమ్ వంటి తదితర జీవన ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు.

పామాయిల్ రైతుకు గిట్టుబాటు ధర

కామవరపుకోట: దేశంలోనే రాష్ట్రం పామాయిల్ సాగులో అగ్రస్థానంలో ఉందని చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా అన్నారు. మంగళవారం మండలంలో ఆడమిల్లి గ్రామంలో గోద్రెజ్ ఆయిల్ కంపెనీ 'సమాధాన్' మార్ట్‌లో రైతులకు పామాయిల్ మొక్కలు పంపిణీ చేసే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎలీజా మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి రైతు సంక్షేమమే లక్ష్యంగా గిట్టుబాటు ధర కల్పిస్తున్నారని గతంలో పామాయిల్ ధర టన్ను సుమారు రూ.7వేలు ఉండేదని.. దీంతో పంటకు గిట్టుబాటు ధర లభించక అప్పుల పాలయ్యే వారని, సీఎం జగన్ చొరవతో ఇప్పుడు గిట్టుబాటు ధర లభించిందన్నారు. రాష్ట్రంలో ఏలూరు జిల్లాలోని చింతలపూడి నియోజకవర్గంలోనే అత్యధికంగా పామాయిల్ సాగు చేస్తున్నారన్నారు. పామాయిల్ సాగులో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో ఉందన్నారు. జిల్లా ఉద్యాన శాఖ అధికారి రామ్మోహన్‌రావు మాట్లాడుతూ పామాయిల్ సాగులో అంతర పంటలు వేయాలని దీంతో రైతుకు పెట్టుబడి తగ్గి అదనంగా ఆదాయం పెరుగుతుందన్నారు.

దెబ్బతిన్న ప్రతి ఇంటికీ పరిహారం

కుక్కునూరు: గత సంవత్సరం గోదావరి వరదతో నష్టపోయిన గుడిసెలకు ప్రతి ఇంటికి రూ.10 వేలు చొప్పున మండల పరిధిలోని 984 ఇళ్లకు రూ.98.40 లక్షల పరిహారం చెల్లించామని ఐటీడీఏ పీవో జీవీవీ సత్యనారాయణ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పూర్తిగా, తీవ్రంగా నష్టపోయిన కచ్చా, పక్కా ఇంటికి రూ.95,100 చొప్పున 517 ఇళ్లకు రూ. 4,91,66,700 బాధితుల ఖాతాలో జమ చేశామన్నారు. పాక్షికంగా దెబ్బతిన్న కచ్చా ఇంటికి రూ. 3,200 చొప్పున 440 ఇళ్లకు రూ. 14,11,000 జమ చేశామన్నారు. పాక్షికంగా దెబ్బతిన్న ఇంటికి రూ. 5,200 చొప్పున 310 ఇళ్లకు రూ. 16,12,000 జమ చేసినట్లు చెప్పారు. మండల వ్యాప్తంగా రూ.6,20,29,700 జమ చేసినట్లు తెలిపారు. కొన్ని పత్రికలు తప్పుడు కథనాలను ప్రచురిస్తున్నాయని, అసత్యాలు ప్రచారం చేస్తున్నాయని అందుకే ఈ వివరాలు వెల్లడిస్తున్నానని ఆయన తెలిపారు.

క్లుప్తంగా

బాస్కెట్‌బాల్ జాతీయ పోటీలకు కస్తూరిబా విద్యార్థిని



బాస్కెట్‌బాల్ పోటీలకు ఎంపికైన నందిని

ఏలూరు రూరల్: జాతీయ స్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు ఏలూరు కస్తూరిబా పాఠశాల విద్యార్థిని పి.నందిని ఎంపికైందని హెచ్‌ఎం జి.సునీత మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 3వ తేదీ నుంచి 9 వరకు పుదిచ్చేరిలో జరిగే పోటీల్లో పాల్గొంటుందని వెల్లడించారు. గత నెల 21 నుంచి 23 వరకు తూర్పుగోదావరి జిల్లా రామచంద్రాపురంలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో నందిని ప్రతిభను గుర్తించి సెలెక్టర్లు ఆమెను రాష్ట్ర జట్టుకు ఎంపిక చేసి జాతీయ స్థాయి పోటీలకు పంపిస్తున్నార న్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని నందినిని పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

రైలు నుంచి జారిపడి యువతికి తీవ్ర గాయాలు



విజయవాడలో చికిత్స పొందుతున్న యువతి

ఏలూరు టౌన్: గుర్తు తెలియని రైలులో ప్రయాణిస్తూ పెద్ద అవుటపల్లి - గన్నవరం రైల్వేస్టేషన్ల మధ్యలో మంగళవారం ప్రమాదవశాత్తు జారి పడటంతో ఓ మహిళకు తీవ్ర గాయాలయ్యాయి.
గుర్తు తెలియని 20 నుంచి 25 సంవత్సరాల వయస్సు ఉన్న ఈ మహిళ రైలు నుంచి జారిపడి రైలు పట్టాల పక్కన తీవ్ర గాయాలతో పడి ఉంది. మహిళను 108 అంబులెన్స్‌లో విజయవాడ జీజీహెచ్‌కు చికిత్స నిమిత్తం తరలించామని రైల్వే పోలీసులు తెలిపారు. మహిళ స్పృహలో లేని స్థితిలో ఉందని, ఆమెను గుర్తించేందుకు ఎలాంటి ఆధారాలు లభ్యం కాలేదన్నారు.



పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రిలో చంద్రకాంతకు పింఛన్ అందజేస్తున్న వలంటీర్ శైలజ



గుమ్మలూరులో కిడ్నీ బాధిత యువకుడు శేషాద్రికి మంజూరైన పింఛను సొమ్ము రూ.10 వేలను అందజేస్తున్న సర్పంచ్ గొట్టుముక్కల సోనియా రమేష్



ఏలూరులో చవటపల్లి జననికి వృద్ధాప్య పింఛన్ అందజేస్తున్న వలంటీర్ ఎ.రమేష్



ఏలూరు ఆసుపత్రిలో లబ్ధిదారు సుబ్బలక్ష్మికి పింఛను సొమ్ము అందిస్తున్న గుండుగొలను వలంటీర్ ఆనందకుమారి

ఠంచనుగా పింఛను

ఒకటో తేదీ వస్తోందంటేనే పింఛను లబ్ధిదారుల కళ్లల్లో ఆనందం అంతా ఇంతా కాదు. అవ్వాతాతలు, వితంతువులు, దివ్యాంగులకు వలంటీర్ల ద్వారా ప్రతి నెలా ఠంచగాను పింఛను సొమ్ము చేతికి అందిస్తూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం వారి మన్నన పొందుతోంది. మంగళవారం ఒకటో తేదీ కావడంతో ఇంటి వద్ద లబ్ధిదారులు లేకపోయినా వారిని వలంటీర్లు వెతుక్కుంటూ వెళ్లి పింఛను సొమ్మును అందిస్తూ వారి మనసులను చూరగొన్నారు. వీరిలో పింఛను సొమ్ము పొందిన కొందరు లబ్ధిదారుల వివరాలు ఇలా ఉన్నాయి.

పాలకొల్లు ఆస్పత్రికి వెళ్లి..
పాలకోడేరు గ్రామానికి చెందిన సన్న మంద్ర చంద్రకాంత వృద్ధురాలు ఒంటరి మహిళ. అయితే అనారోగ్యం బారిన పడి ఆసుపత్రిలోనే చికిత్స పొందుతుంది. వలంటీర్ దంపనబోయిన లక్ష్మి ప్రసన్న శైలజ మంగళవారం చంద్రకాంత ఇంటికి వెళ్లగా ఆమె లేకపోవడంతో విషయం తెలుసుకుని పాలకొల్లు ప్రభుత్వ ఆస్పత్రికి సొంత ఖర్చులతో వెళ్లి ఆమెకు రూ.2,750 పింఛన్ అందించింది.

డయాలసిస్ బాలుడికి పింఛను అందజేత
గుమ్మలూరుకు చెందిన చింతపల్లి సత్యనారాయణ, వెంకటలక్ష్మిల కుమారుడు శేషాద్రి కొంతకాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నాడు. కాలేజీ చదువు కూడా మానేశాడు. అతనికి తరచూ డయాలసిస్ చేయాల్సి వస్తోంది. సత్యనారాయణ కూలి పనులతో కుటుంబాన్ని పోషిస్తుండటంతో కుమారుడి డయాలసిస్ ఖర్చులు అతని తలకుమించిన భారంగా మారింది. సమస్య తెలుసుకున్న సర్పంచ్ సోనియా రమేష్ ఎమ్మెల్యే చెరుకువాడ రంగనాథరాజు దృష్టికి తీసుకువెళ్లగా, ఆయన కృషితో శేషాద్రికి పింఛను సొమ్ము రూ.10వేలు మంజూరైంది. పింఛను సొమ్మును సర్పంచ్ సోనియా రమేష్ మంగళవారం శేషాద్రికి అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రుణపడి ఉంటామని కన్నీటిపర్యంతమయ్యారు.

గుండుగొలను నుంచి ఏలూరు వెళ్లి..
భీమడోలు: గుండుగొలను పంచాయతీలో పార్ట్‌టైం స్వీపర్‌గా పనిచేస్తున్న గుంజే సుబ్బలక్ష్మి వెన్నుముక సమస్యతో ఏలూరులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేరింది. ఆమెకు వితంతు పింఛను ఇచ్చేందుకు మంగళవారం వలంటీర్ కడిమే ఆనందకుమారి ఇంటికి వెళ్లగా ఆస్పత్రిలో చేరినట్లు తెలుసుకుంది. వెంటనే ఏలూరు వెళ్లి సుబ్బలక్ష్మి వేలిముద్రలు తీసుకుని పింఛను సొమ్ము రూ.2750 అందజేసింది. తమ బిడ్డ మాదిరిగా పింఛను సొమ్మును చెంతకే తీసుకువచ్చి అందించడంపై సుబ్బలక్ష్మి ఆనందం వ్యక్తం చేసింది.

వేకువజామునే చేతికి పింఛను సొమ్ము
ఏలూరు నగరంలోని 16వ డివిజన్‌లో చవటపల్లి జనని అనే వృద్ధురాలికి స్థానిక వలంటీర్ ఎ.రమేష్ మంగళవారం వేకువజామునే వృద్ధాప్య పింఛను అందజేశారు.

– పాలకోడేరు/పోడూరు/భీమడోలు/ఏలూరు

ఏలూరు మెడికల్ కాలేజీలో అడ్మిషన్లు షురూ

ఏలూరు టౌన్: ఏలూరు ప్రభుత్వ మెడికల్ కాలేజీలో అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. నీట్‌లో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఆల్ ఇండియా ర్యాంకింగ్ ఆధారంగా జాతీయ స్థాయిలో మెడికల్ కాలేజీలో సీట్ల కేటాయింపు ప్రక్రియ జోరుగా సాగుతోంది. జాతీయ స్థాయి కోటాలో భాగంగా ఏలూరు ప్రభుత్వ మెడికల్ కాలేజ్‌లో 15 శాతం సీట్లు భర్తీ చేశారు. నేషనల్ మెడికల్ కౌన్సిల్ మార్గదర్శకాలకు అనుగుణంగా ఇప్పటికే ఏలూరు మెడికల్ కాలేజీ భవన నిర్మాణాలు చేపట్టడం తెలిసిందే.

22 మందికి సీట్లు
ఏలూరు ప్రభుత్వ మెడికల్ కాలేజీలో తాజాగా ఆల్‌ఇండియా కోటాలో 22 మంది మెడికల్ విద్యార్థులకు



ఏలూరులోని ప్రభుత్వ మెడికల్ కాలేజీ (ఫైల్)

సీట్లు కేటాయించారు. జాతీయ స్థాయిలో 15,503 ర్యాంకర్ ఏలూరు మెడికల్ కాలేజీలో సీటు కోరుకున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఇక త్వరలోనే రాష్ట్రంలో మెడికల్ సీట్ల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేస్తారని అంటున్నారు. ఆగస్టులో డాక్టర్ వైఎస్సార్ హెల్త్ యూనివర్శిటీ మూడు ఫేజుల్లో చేపట్టే సీట్ల భర్తీలో ఏలూరు ప్రభుత్వ మెడికల్ కాలేజీలో 150 సీట్లలో 22 సీట్లు ఇప్పటికే భర్తీ చేయగా మరో 128 సీట్లను వైఎస్సార్ హెల్త్ యూనివర్శిటీ ర్యాంకుల ఆధారంగా భర్తీ చేయనుంది. అలాగే ప్రభుత్వ కోటాలో 50 శాతం సీట్లు భర్తీ చేస్తారు. ఇక 30 శాతం మేర సీట్లు బీ కోటాలోనూ, మరో 20 శాతం సీట్లు సీ కేటగిరీలోనూ భర్తీ చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది. సెప్టెంబర్ 1వ తేదీ నాటికి రాష్ట్ర వ్యాప్తంగా మెడికల్ కాలేజీల్లో మొదటి సంవత్సరం తరగతులు ప్రారంభం కానున్నాయి.

గడపగడపకు సంక్షేమం



కాళ్ల: ఏలూరుపాడులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఓ మహిళకు సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందిస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు

విధులకు ఆటంకం కలిగించిన 10 మందిపై కేసు

జంగారెడ్డిగూడెం: మున్సిపల్ ఉద్యోగుల విధులకు ఆటంకం కలిగించిన 10 మందిపై కేసు నమోదు చేశామని ఎస్సై ఎం.సాగర్‌బాబు చెప్పారు. మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో మునిసిపల్ కార్యాలయ గేట్లకు తాళాలు వేసి సిబ్బందిని లోనికి వెళ్లకుండా ఆటంకం కలిగించారని కమిషనర్ పి.భవానీ ప్రసాద్ ఫిర్యాదు చేశారన్నారు. వేల్పులరాజు, గొన్నూరి వెంకటేష్, బర్రే బాలరాజు, కైకారపు వినోద్, గొల్లపల్లి మంగరాజు, కొక్కిరిపాటి రాంబాబు, తాడిగడప పెంటయ్య, పసల సూర్యారావు, చల్లారి మాణిక్యాలరావు, ఎస్కే సుభాషిణిలపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

■ కోరుకొండ సైనిక్ స్కూల్ - నవోదయ ఎంట్రన్స్ కోచింగ్ కై ప్రతి రోజూ మ.12 గం. లకు అడ్మిషన్ టెస్ట్ నాగార్జున అకాడమి , ఏలూరు సెల్: 92466 62706, 95025 19564 [P-1167095]

Real Estate

HOUS FOR RENT

■ పాలకొల్లులో రామచంద్రకాలనీ రవితేజ స్కూల్ ఆదిత్య జూనియర్ కాలేజ్ మధ్యలో ఆడిటర్ C.A., శివరామ శర్మ గారి ఇంటిపై పోర్షన్ అద్దెకు ఇవ్వబడును. (శాఖాహారులు మాత్రమే) సంప్ర॥ 98490 70545. [P-1210982]

Services

■ బంగారము బ్యాంకులలో, ప్రైవేట్, ఫైనాన్స్‌లలో తనఖాలలో ఉన్నవి మాత్రమే విడిపించి కొనబడును. వేలంలో ఉన్న బంగారం విడిపించి తక్కువ గడువుతోటి తనఖా ఇవ్వబడును. ✆ : 73966 71666 [R-6041]

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 76508 91999 [B-781997]

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 91699 22299 [B-2370]

Wanted

■ శ్రీ పాండురంగ మెగా ఐస్‌క్రీమ్ పార్లర్ (జ్యూస్ షాపు) లో ప.గో.జిల్లా, పాలకొల్లు టౌన్‌లో పనికి హెల్పర్స్ యువకులు కావలెను. వయస్సు 30 సం॥లోపు జీతం, వసతి+భోజనం +టిఫిన్ +టీ ఫ్రీ. సంప్ర: 9848621376 [P-121091]

■ ప్రముఖ సంస్థకు మాయొక్క మొబైల్ ద్వారా సమాచారం పంపుతూ వారం వారం అధిక ఆదాయం సంపాదించుకోండి. మీ అడ్రస్ వాట్సప్ చేయండి. 88854 86421. [M-1221477]

■ హరేకృష్ణ హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ కావలెను. ఫ్రీవసతి + భోజనం. జీ:18k హైదరాబాద్: 9640258899, విజయవాడ: 9640648899. [HA-476]

■ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ & మార్కెటింగ్ వారికి జీతం+ఇన్సెంటివ్స్ 40 వేలు. క్రొత్త యూనిట్‌లో డెవలప్‌మెంట్ ఆఫీసర్‌గా కావలెను. బ్యాంకు అనుబంధ సంస్థలో. వ: 25-60 ✆ 90524 70111 [B-284]

■ కన్సల్టెన్సీ కాదు. VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి M/F ఆయా, నర్సులు, వంట చేయువారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ: 12000-35000/-, ఫ్రీ రూమ్+ భోజనం. Hyd. ఫోన్ : 7995984445 [HA-452]

■ గుంటూరు హోమ్ హెల్త్ కేర్ సర్వీసెస్. శ్రీమంతుల ఇళ్ళలో పేషెంట్స్‌ను చూసుకొనుటకు ఆడ మగ స్టాఫ్ కావలెను. జీ: 15000/- to 25,000/- ఫ్రీఫుడ్+రూమ్. 9866781118, 8142767696 [G-751502]

■ మీ మొబైల్ ద్వారా మా కంపెనీ అడ్వర్టైజ్‌మెంట్ పంపుతూ వారం వారం అధిక ఆదాయం పొందండి. మీ అడ్రస్ వాట్సప్ చేయండి. వివరాలకు కాల్ చేయండి. 95736 33520, 90596 33520. [M-1221503]

■ న్యూ బ్రాంచ్ ఆఫీసులో టీంలీడర్స్ రిటైర్డ్, గృహిణులు, స్టూడెంట్స్, నిరుద్యోగులు అర్జెంటుగా జాయిన్. P/T-18,500, F/T-23,500. Work with Team. 9052978402 [G-786518]

■ ప్రముఖుల ఇళ్ళ వద్దనే ఉండి వృద్ధులను, బెడ్ పేషెంట్లను చూసుకొనుటకు M/F కేర్ టేకర్స్, ఆయాలు, నర్సులు కావలెను. జీతం: 14-20K, వసతి + భోజనం, VJA. ✆ 91608 35559, 78158 35561 [B-249]

గమనిక

సాక్షి తెలుగు దిన పత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతి స్పందిం చాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటన దారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

పరివర్తన కోసమే కఠిన చర్యలు



ఏలూరులో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ డీ.మేరిప్రశాంతి



స్వాధీనం చేసుకున్న గంజాయి

- విద్యార్థి దశలోనే గంజాయి వినియోగం
- 8 కేసుల్లో 42 మంది నిందితుల అరెస్టు
- ఏలూరు ఎస్పీ డీ.మేరీ ప్రశాంతి వెల్లడి

ఏలూరు టౌన్: మాదకద్రవ్యాల వినియోగం అనే సామాజిక రుగ్మతను రూపుమాపేందుకు, గంజాయి, మత్తు పదార్థాలకు బానిసలుగా మారిన యువత, విద్యార్థుల్లో పరివర్తన తీసుకురావాలనే సంకల్పంతో కఠిన వైఖరి అవలంభిస్తున్నామని ఏలూరు జిల్లా ఎస్పీ దాసరి మేరీ ప్రశాంతి చెప్పారు. పరివర్తన కార్యక్రమం ద్వారా చేపట్టిన కార్యక్రమాలను ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ వెల్లడించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, రాష్ట్ర డీజీపీ కేవీ రాజేంద్రనాథ్‌రెడ్డి ఆదేశాలపై రాష్ట్ర వ్యాప్తంగా పరివర్తన్ కార్యక్రమం ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. సారా తయారీ, విక్రయాలు, మాదక ద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతూ ప్రజల్లో మత్తుపదార్థాల వినియోగంతో కలిగే అనర్థాలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. మాదక ద్రవ్యాలకు బానిసలుగా మారిన వారికి ఏలూరు జీజీహెచ్‌లో డీ-ఎడిక్షన్ సెంటర్‌లో కౌన్సెలింగ్ ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని ఎస్పీ తెలిపారు.

డ్రగ్స్ రవాణాపై ప్రత్యేక నిఘా
మాదక ద్రవ్యాల వినియోగం, రవాణా, విక్రయాలపై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేశామని, సారా రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు పోలీసు యంత్రాంగం చేస్తున్న కృషికి ప్రజలు సహకరించాలని ఎస్పీ మేరీ ప్రశాంతి కోరారు. విద్యార్థి దశలోనే మాదక ద్రవ్యాలకు బానిసలుగా మారిపోవటంతో బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారన్నారు. విద్యార్థులు, యువతకు తరచూ అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. తమ పిల్లల ప్రవర్తనపై తల్లిదండ్రులు, బంధువులు పర్యవేక్షణ చేస్తూ చెడు వ్యసనాల బారిన పడకుండా అడ్డుకోవాలని సూచించారు. గంజాయి, మత్తు పదార్థాలు, సారా వంటివాటిపై టోల్‌ఫ్రీ నంబర్ 14500కు గానీ, డయల్ 100 లేదా 112కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం ఇచ్చిన వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

131 కిలోల గంజాయి స్వాధీనం
ఏలూరు జిల్లా వ్యాప్తంగా 15 రోజుల్లో గంజాయి రవాణా, విక్రయాలపై నిఘాను మరింత పటిష్టం చేసి నిందితులను అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి చెప్పారు. జిల్లాలో 8 కేసులు నమోదు చేశామని, వాటిలో కొయ్యలగూడెం, జంగారెడ్డిగూడెం, ఏలూరు త్రీటౌన్, ఏలూరు రూరల్, నూజివీడు టౌన్, ఆగిరిపల్లి పోలీస్‌స్టేషన్ల పరిధిలో కేసులు ఉన్నాయన్నారు. ఈ కేసుల్లో సుమారుగా 131 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకోవటంతోపాటు 42 మంది నిందితులను అరెస్టు చేశామని తెలిపారు. నిందితులను న్యాయస్థానంలో హాజరుపరచగా రిమాండ్ విధించారన్నారు. తరచూ గంజాయి కేసుల్లో పట్టుబడిన వారిపై షీట్లు తెరుస్తామని ఎస్పీ హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ ఎంజేవీ భాస్కరరావు, ఎస్‌బీ సీఐ ఎం.సుబ్బారావు, జంగారెడ్డిగూడెం సీఐ రాజేష్, ఏలూరు త్రీటౌన్ సీఐ కోమాకుల శివాజీ, డీసీఆర్‌బీ సీఐ దుర్గాప్రసాద్, ఏఎస్సై సంపత్‌కుమార్, సిబ్బంది ఉన్నారు.

విద్యుదాఘాతానికి కూలీ దుర్మరణం

- రోడ్డుపై తెగి పడి ఉన్న విద్యుత్ తీగలు
- పనుల కోసం నడిచి వెళుతుండగా తీగలు తగిలి మృతి
- పెదమామిడిపల్లిలో ఘటన



యాతం గంగాధరరావు (55) (ఫైల్)



గంగాధరరావు మృతదేహం

పాలకొల్లు అర్బన్: రోడ్డుపై తెగి పడి ఉన్న విద్యుత్ తీగలు.. ఆ దారిలో బతుకుదెరువు కోసం వెళుతున్న ఓ వ్యవసాయ కూలీ ప్రాణాలను బలిగొన్నాయి. రూరల్ ఎస్సై ఎస్.శ్రీనివాసరావు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పాలకొల్లు మండలం పెదమామిడిపల్లికి చెందిన యాతం గంగాధరరావు (గంటయ్య) (55) మంగళవారం తెల్లవారుజామున వ్యవసాయ పనుల నిమిత్తం అదే గ్రామంలో రోడ్డు మీద నడిచి వెళుతున్నారు. అప్పటికే రోడ్డు మీద విద్యుత్ తీగలు తెగి పడి ఉన్నాయి. చీకటిగా ఉండటంతో గంగాధరరావు తీగలను గమనించలేదు. దీంతో అవి కాలికి తగిలి అక్కడికక్కడే మృతి చెందారు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. కుమారుడు శివకార్తిక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై శ్రీనివాసరావు కేసు నమోదు చేశారు. గ్రామంలో శవ పంచనామా అనంతరం పోస్టుమార్టం నిమిత్తం పాలకొల్లు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు. విద్యుత్ తీగలు బాగా పాతపడిపోవడంతో తరచూ తెగిపోతున్నాయని ఉపసర్పంచ్ యాండ్ర గోపి విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు.

ఐదుగురు వలంటీర్ల తొలగింపు

ద్వారకాతిరుమల: రాళ్లకుంట సచివాలయ పరిధిలోని సత్తెన్నగూడెం గ్రామంలో విధుల పట్ల అలసత్వంగా వ్యవహరిస్తున్న ఐదుగురు వలంటీర్లను విధుల నుంచి తొలగించినట్టు ఎంపీడీవో ఏవీ సుబ్బరాయన్ మంగళవారం చెప్పారు. సత్తెన్నగూడెం గ్రామానికి చెందిన మానుకొండ శ్రీమన్నారాయణ, బంటుమిల్లి శ్యామల, కుమ్మరి జ్యోతి, తానిగడప ప్రసన్న, దున్న సాయికుమారి ప్రభుత్వ కార్యక్రమాలకు సరిగ్గా హాజరుకాకపోవడం, విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉండటం వంటి ఆరోపణలను ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలోనే వారి పనితీరు సక్రమంగా లేదని పంచాయతీ కార్యదర్శి కృష్ణవేణి నిర్ధారించారు. దీంతో ఈ ఐదుగురు వలంటీర్లను శాశ్వతంగా విధుల నుంచి తొలగించామని, వీరి స్థానంలో కొత్త వలంటీర్ల నియామకానికి త్వరలో నోటిఫికేషన్ జారీ చేస్తామని తెలిపారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో ఏడుగురికి జరిమానా

భీమడోలు: మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడిన ఏడుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు భీమడోలు ఎస్సై చావా సురేష్‌కుమార్ చెప్పారు. నిందితులను మంగళవారం భీమడోలు కోర్టులో హాజరుపర్చగా, ఇంచార్జి మేజిస్ట్రేట్ షేక్ మహ్మద్ అబుతాలిబ్ పర్విజ్ నిందితులు ఒకొక్కరికి రూ.10 వేల చొప్పున రూ.70 వేల జరిమానా విధించినట్లు ఎస్సై తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం



వెంకటేశ్వరరావు (ఫైల్)

తాడేపల్లిగూడెం రూరల్: తూర్పుగోదావరి జిల్లా నల్లజర్ల శివారులో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తాడేపల్లిగూడెం మండలం నీలాద్రిపురానికి చెందిన నీరుకొండ వెంకటేశ్వరరావు (62) మృతి చెందగా, అతని భార్య రాణి గాయాలపాలై ఏలూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. పుల్లలపాడు గ్రామంలో గీతాపారాయణ నిమిత్తం వెళుతుండగా గొయ్యిని తప్పించే క్రమంలో ఎదురుగా వస్తున్న టాటా ఏస్ వాహనాన్ని ఢీకొనడంతో వెంకటేశ్వరరావు ఘటనా స్థలంలోనే దుర్మరణం చెందారు.

నీలాద్రిపురంలో విషాదఛాయలు
వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న వెంకటేశ్వరరావు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో నీలాద్రిపురం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. వీరికి ఒక కుమారుడు, కుమార్తె కలరు. కుమారుడు గతంలోనే మృతి చెందగా, కుమార్తెకు వివాహమైంది.

ఆకివీడులో చోరీ

- ఇంటికి తాళం వేసి పుణ్యక్షేత్రాలకు వెళ్లిన కుటుంబ సభ్యులు
- రూ.70 వేలు నగదు, 5 కాసుల బంగారం అపహరణ



వెలంపేట ఇంటిలో వేలిముద్రలు సేకరిస్తున్న దృశ్యం

ఆకివీడు: స్థానిక వెలంపేటలో తాళం వేసి ఉన్న ఓ ఇంట్లో దొంగలు జొరబడి రూ.70 వేల నగదు, 5 కాసుల బంగారు ఆభరణాలు అపహరించారు. ఎస్సై ఎస్.సత్యసాయి మంగళవారం తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గత నెల 28వ తేదీన జామిశెట్టి దుర్గ ఇంటికి తాళం వేసి తూర్పుగోదావరి జిల్లాలో పుణ్యక్షేత్రాలకు వెళ్లారు. 31వ తేదీన దుర్గ ఇంటి గేటు తెరిచి ఉన్న విషయాన్ని పక్క ఇంట్లో అద్దెకుంటున్నవారు ఆమెకు తెలియజేశారు. దీంతో ఇంటికి వచ్చి చూడగా బీరువా తెరిచి ఉందని, అందులో ఉండాల్సిన రూ.70వేల నగదు, ఐదు కాసుల బంగారపు వస్తువులు కనిపించలేదు. దీంతో బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సంఘటనా స్థలాన్ని ఎస్సై సత్యసాయి పరిశీలించి, వేలుముద్ర నిపుణులను రప్పించి ఆధారాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

దమ్ము ట్రాక్టర్ బోల్తా.. డ్రైవర్ దుర్మరణం



సత్యనారాయణ మృతదేహం వద్ద రోదిస్తున్న కుటుంబ సభ్యులు

పాలకోడేరు: పొలంలో దమ్ము ట్రాక్టర్ బోల్తా పడి డ్రైవర్ అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యాడు. వివరాలిలా ఉన్నాయి. పాలకోడేరుకు చెందిన గుండుబోయిన సత్యనారాయణ (37) ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. మంగళవారం యశోద సుబ్రహ్మణ్యంకు చెందిన పొలంలో దమ్ము పనులకు వెళ్లాడు. పని ముగిసిన అనంతరం గట్టు ఎక్కిస్తున్న క్రమంలో ట్రాక్టర్ బోల్తా పడింది. దీంతో ట్రాక్టర్ కింద పడి సత్యనారాయణ ఘటనా స్థలంలోనే మృతి చెందాడు. ఇతనికి భార్య కనకదుర్గ, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. సత్యనారాయణ మృతిని జీర్ణించుకోలేక కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా రోదించారు. ఎస్సై నాళం శ్రీనివాసరావు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భీమవరం ప్రభుత్వాసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

వార్షికోత్సవ శుభాకాంక్షలు



కీ॥శే॥ పల్లూరి రామారావు గారు
వ్యవస్థాపకులు

బ్యాంకు అభివృద్ధికి తోడ్పడుతున్న మా సభ్యులకు, ఖాతాదారులకు, శ్రేయోభిలాషులకు, మిత్రులకు, ప్రజలందరికి
ది ఏలూరు కో - ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ (TECU BANK)
ఇప్పుడు 110 వ సంవత్సరంలోనికి అడుగుపెడుతున్న శుభసందర్భంగా కృతజ్ఞతాభివందనములు తెలియజేస్తూ....
ప్రతి ఒక్కరికి హృదయపూర్వక
110వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.



A.V.అంజికా ప్రసాద్
ఛైర్మన్ & పాలకవర్గ సభ్యులు
సీఈఓ : ఎం.అచ్యుతరావు & సిబ్బంది

అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: కెనాల్ రోడ్, ఏలూరు బ్రాంచ్‌లు: ఏలూరు, ఆర్.ఆర్.పేట, జంగారెడ్డిగూడెం, పాలకొల్లు

Estd : 1914
THE ELURU CO-OP URBAN BANK
TECU BANK
ది ఏలూరు కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి.,

క్లుప్తంగా

వాసవీమాతకు ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకారంలో వాసవీమాత

తాడేపల్లిగూడెం: పట్టణంలో శ్రావణమాస పౌర్ణమిని పురస్కరించుకొని వాసవీమాత పంచాయతన క్షేత్రంలో మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. పంచామృతాభిషేకాలు, సుగంధ ద్రవ్యాలు, ఫలరసాలతో పూజాదికాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘ నాయకులు పాల్గొన్నారు.

ఎల్‌ఐసీ ఉద్యోగుల ఆందోళన



ఎల్‌ఐసీ కార్యాలయం ఎదుట నిరసన తెలియజేస్తున్న ఉద్యోగులు

తాడేపల్లిగూడెం: వేతన సవరణపై వెంటనే చర్చలు ప్రారంభించాలని, ఫ్యామిలీ పెన్షన్‌ను 15 శాతం నుంచి 30 శాతానికి పెంచాలని కోరుతూ ఎల్‌ఐసీ కార్యాలయం ఎదుట ఉద్యోగులు మంగళవారం నిరసన ప్రదర్శన చేశారు. నూతన పింఛన్ పథకంలో ఉన్న ఉద్యోగులకు సంస్థ తరపున ఇచ్చే వాటాను పది శాతం నుంచి 14 శాతం వరకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు ఎస్.శ్రీనివాసరావు, కార్యదర్శి సొలస సత్యనారాయణ , గరికిపాటి బాపయ్యశర్మ తదితరులు పాల్గొన్నారు.

చింతా మణెమ్మకు ప్రత్యేక పూజలు

తాడేపల్లిగూడెం రూరల్: శ్రావణమాసం, పౌర్ణమి పర్వదినం సందర్భంగా తాడేపల్లిగూడెం పట్టణం రామచంద్రరావుపేట శ్రీకృష్ణ యోగా ధ్యాన మందిరంలోని శ్రీచింతామణెమ్మ ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు మంగిపూడి సీతారామయ్య బ్రహ్మత్వంలో సహస్రనామార్చన నిర్వహించారు. హనుమాన్ చాలీసా, అష్టలక్ష్మి, మణిద్వీప వర్ణన, సామూహిక పారాయణ చేశారు. కామిశెట్టి గోపీ, సునీత, నక్కా రామలక్ష్మి, వేముల రమాదేవి, నడిపల్లి కాశిఅన్నపూర్ణ, మారిశెట్టి వెంకటలక్ష్మి పాల్గొనగా, మందిర కార్యదర్శి ఇందుకూరి మోహనరాజు కార్యక్రమాలను పర్యవేక్షించారు.

ఉచిత వైద్యసేవలు

తణుకు అర్బన్: సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సజ్జాపురం శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. రాష్ట్రపతి రోడ్డులోని అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించిన ఈ శిబిరంలో డాక్టర్ భూపతిరాజు రమేష్‌చంద్రబాబు హాజరైన 25 మందికి వైద్య సేవలందించారు. ముందుగా రోగులకు బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి అనంతరం ఆహార అలవాట్లు వ్యాధిగ్రస్తులు పాటించాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు ఈదర ప్రసాదరావు, కార్యదర్శి కోసూరి గాంధీ, కోశాధికారి అడ్డాల వెంకట కృష్ణారావు, అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు అడ్డాల సత్యనారాయణ పాల్గొన్నారు.

లయన్స్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

తాడేపల్లిగూడెం అర్బన్ : ఈనెల 5వతేదీన తాడేపల్లిగూడెంలోని ఇంకూలు కల్యాణ మండపంలో నిర్వహించనున్న 316జి డిస్ట్రిక్ట్ లయన్స్ క్లబ్ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని లయన్స్ గవర్నర్ గట్టిం మాణిక్యాలరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లయన్స్ కాబినేట్ సభ్యులు 2023 ఏడాదికి సేవా కార్యక్రమాల్లో మమేకం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వంకా రవీంద్రనాథ్, సెక్రటరీలు నూకల నాగ మల్లేశ్వరరావు, కొమ్ముల మరళీకృష్ణ, కెవి కిషోర్‌బాబు, వట్టి ప్రోలురాము పాల్గొన్నారు.

నేడు జగన్నాథపురంలో గడప గడపకు కార్యక్రమం

తాడేపల్లిగూడెం రూరల్: మండలంలోని జగన్నాథపురం గ్రామంలో బుధవారం సాయంత్రం 4 గంటలకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్టు మంత్రి క్యాంపు కార్యాలయ ప్రతినిధులు తెలిపారు. ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ పాల్గొనే ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొనాలని కోరారు.

3న మండల స్థాయి ప్రజావేదిక

తాడేపల్లిగూడెం రూరల్: తాడేపల్లిగూడెం మండల పరిషత్ కార్యాలయం వద్ద ఈ నెల 3వ తేదీన ఉదయం 10 గంటలకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, హౌసింగ్, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యుఎస్ విభాగాల్లో చేపట్టిన పనులకు సంబంధించి ప్రజావేదిక నిర్వహించనున్నట్టు ఎంపీడీవో ఎం.విశ్వనాథ్ తెలిపారు.

గ్రామీణులకు చేరువైన వైద్య సేవలు

- సత్ఫలితాలిస్తున్న ఫ్యామిలీ డాక్టర్
- వైద్య సేవలకు ప్రజల మన్ననలు



గోటేరులో ప్రజలకు వైద్య సేవలు అందజేస్తున్న వైద్య సిబ్బంది

ఇరగవరం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సైతం మెరుగైన వైద్య సేవలు అందించాలన్న దృఢ సంకల్పంతో ప్రవేశ పెట్టిన ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం సత్ఫలితాలనిస్తోంది. దీని ద్వారా ప్రతి గ్రామంలోనూ మారుమూల ప్రాంతాల ప్రజలకు సైతం వైద్య సేవలు అందిస్తున్నారు. ఒక్కో సచివాలయం పరిధిలో నెలకు రెండు పర్యాయాలు ప్రభుత్వ డాక్టర్‌తో పాటు 104 వాహనం ద్వారా వచ్చి వైద్య పరీక్షలతో పాటు మందులు ఉచితంగా అందిస్తున్నారు. గతంలో పీహెచ్‌సీ లేదా సీహెచ్‌సీకి వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోవడం ప్రజలకు భారం అయ్యేది. దాని వల్ల రోగులు ప్రభుత్వాసుపత్రికి వెళ్లెందుకు ఆసక్తి చూపేవారు కాదు. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన తరువాత ప్రభుత్వ సేవలు పొందేవారి సంఖ్య గణనీయంగా పెరిగింది.

ప్రతి నెలా వైద్య పరీక్షలు చేస్తున్నారు



ప్రతి నెలా రెండు సార్లు 104 వాహనం ద్వారా మా ప్రాంతంలో వైద్య సేవలు అందిస్తున్నారు. నేను బీపీతో పాటు ఇతర సమస్యలు డాక్టర్‌కు చెప్పి వారి నుంచి సలహాలు సూచనలుతో పాటు ఉచితంగా మందుల తీసుకుంటున్నాను. ఫ్యామిలీ డాక్టర్ పథకం ప్రజలకు ఎంతో మేలు చేస్తుంది. ప్రతి ఒక్కరికి వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయి.

– జాలి సుబ్బరావు, సూరంపూడి, ఇరగవరం వైఎస్సార్‌సీపీ ఉపాధ్యక్షుడు

దీర్ఘకాలిక రోగులకు ఇంటి వద్దే సేవలు



ఫ్యామిలీ డాక్టర్ ద్వారా మంచానికే పరిమితమైన వృద్ధులు, వికలాంగులు, ఆరోగ్య శ్రీ ద్వారా వైద్యం చేయించుకున్నా రోగులకు ఇంటి వద్దకే వెళ్లి పరీక్షలు చేస్తున్నారు. 14 రకాల వైద్య పరీక్షలతో పాటు ఉచితంగా మందులు అందజేస్తున్నారు. ఉదయం 104 వాహనం వద్ద వైద్య సేవలు అందిస్తున్నారు. మధ్యాహ్నం మంచం పట్టిన రోగుల ఇంటికి వెళ్లి వైద్య సేవలు అందిస్తున్నారు. వీటితో పాటు ఆయా గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు కూడా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు.

– బంగారు రవి, రేలంగి, పీహెచ్‌సీ వైద్యులు

మంచి సేవలు అందిస్తున్నారు



ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆశ కార్యకర్తలు, ప్రతి ఇంటికి వచ్చి ఆరోగ్యంపై ఆరా తీస్తున్నారు. ఫ్యామిలీ డాక్టర్ నెలలో ఏ రోజు మా గ్రామం వస్తున్నారో ముందుగానే మాకు సమాచారం అందిస్తున్నారు. అదే రోజు మేము అక్కడకు వెళ్లి వైద్య సేవలు పొందుతున్నాం. ఫ్యామిలీ డాక్టర్ ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలందిస్తున్నారు.

– వనచర్ల కుమారి, కావలిపురం

ప్రజలకు ఎంతో మేలు



గతంలో ప్రభుత్వ సేవలు పొందాలి అంటే సుదూర ప్రాంతానికి వెళ్లాల్సి వచ్చేది. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. మా ఇంటికి సమీపంలోనే వైద్య సేవలు అందిస్తున్నారు. నెలకు రెండు సార్లు డాక్టర్ మా ప్రాంతానికి వస్తున్నారు. నాకు బీపీ, షుగర్, సమస్యలు ఉన్నాయి. ఈ సమస్యలకు సబంధించి ప్రతి నెలా డాక్టర్‌కు చూపించి మందులు తీసుకుంటున్నాను.

– మంగెన గంగాధర్రావు, ఇరగవరం

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



మోదుగ గుంట గ్రామంలో జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘ సమావేశం దృశ్యం

తాడేపల్లిగూడెం రూరల్: భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేయాలని ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మామిడి దానవరప్రసాద్ కోరారు. మంగళవారం మండలంలోని మోదుగ గుంట గ్రామంలో ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం సాధారణ సమావేశం కే.శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా దానవరప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం దారి మళ్లించిన నిధులను తిరిగి సంక్షేమ బోర్డుకు జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మోదుగ గుంట యూనియన్ కార్యదర్శి పామర్తి జాన్, వైస్ ప్రెసిడెంట్ కుందేటి ప్రసాద్, అంగర రాంబాబు, రేలంగి గంగరాజు, గొల్లపల్లి గంగాధర్, నాగులు, సాయి, ఉప్పు రామ్మోహన్, అంగర ఆంజనేయులు, దాసరి జాన్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న స్వచ్ఛ సంకల్పాన్ని విజయవంతం చేయాలి



చెత్త డబ్బాలను ప్రజలకు అందజేస్తున్న ఎంపీపీ దాసరి హైమావతి, సర్పంచ్ సూర్యకళ తదితరులు

పెంటపాడు: జగనన్న స్వచ్ఛ సంకల్పాన్ని అన్ని గ్రామ పంచాయతీలు విజయవంతం చేయాలని ఎంపీపీ దాసరి హైమావతి పేర్కొన్నారు. పెంటపాడు గ్రామంలో పంచాయతీ కార్యాలయం వద్ద జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమంలో భాగంగా తడి, పొడి చెత్తలకు సంబంధించిన డబ్బాలను ఆమె గ్రామస్తులకు మంగళవారం పంపిణీ చేశారు. సర్పంచ్ తాడేపల్లి సూర్యకళ, ఉపసర్పంచ్ కొవ్వూరి ప్రసాద్‌రెడ్డిల ఆధ్వర్యంలో మంగళవారం పంచాయతీ సమావేశ మందిరంలో గ్రామస్తులకు స్వచ్ఛతపై నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామాలు సుభిక్షంగా ఉండేలనే స్వచ్ఛ సంకల్పానికి రూపకల్పన చేశారన్నారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలన్న సంకల్పంతో తడి, పొడి చెత్తలను వేరుచేసి, డంపింగ్ యార్డులకు తలిస్తున్నట్లు తెలిపారు. ఈవోపీఆర్డీ ప్రసాద్ మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో స్వచ్ఛ సంకల్పాన్ని సర్పంచ్‌లు, కార్యదర్శులు కచ్చితంగా పాటించాలన్నారు. వర్షాకాలం దృష్ట్యా గ్రామాల్లో పారిశుద్ధ్యం పట్ల పంచాయతీలు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు రెడ్డి సూరిబాబు, దేవాబత్తుల బాబి నాగమణి, వార్డు బర్ల జయరాంబాబు, రెడ్డి శ్రీను, ప్రకాష్, కర్రి లక్ష్మీప్రియాంక, శ్రీనివాస్, పార్టీనాయకులు, పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



తణుకులో వెంకట్రావుకు ఆర్థిక సాయం అందజేస్తున్న అసోసియేషన్ నాయకులు

తణుకు అర్బన్: అనారోగ్యంతో బాధపడుతున్న ఎలక్ట్రిషియన్ కోరుకొల్లు వెంకట్రావుకు ఎలక్ట్రికల్ లైసెన్స్‌డ్ కాంట్రాక్టర్స్ అండ్ అప్రంటీస్ (వర్కర్స్) వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు మంగళవారం ఆర్థికసాయం అందజేశారు. ఒంటరిగా నివసిస్తున్న వెంకట్రావు నివాసానికి వెళ్లిన అసోసియేషన్ నాయకులు ఆర్థికసాయం అందచేసి కొంతకాలం పాటు భోజన వసతి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు కేతా విజయకుమార్, కార్యదర్శి బళ్ల నాని, ఉపాధ్యక్షుడు యు.రామారావు, డి.శ్రీనివాసరెడ్డి, సహాయ కార్యదర్శి కె.పోతురాజు, కోశాధికారి యు.జాన్, సభ్యులు జి.విజయరామారావు, టి.శ్రీనివాసరావు, కె.గంగాధరం, వేల్పూరు అసోసియేషన్ కార్యదర్శి కె.గంగాధరం పాల్గొన్నారు.

మునిసిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



గూడెం మునిసిపల్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు

తాడేపల్లిగూడెం: మునిసిపల్ కాంట్రాక్టు కార్మికులకు ప్రభుత్వం అధికారంలోకి వచ్చేముందు కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేస్తామన్న హామీని ప్రభుత్వం అమలు చేయాలని కోరుతూ మంగళవారం కార్మికులు మునిసిపల్ కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన చేశారు. హెల్త్ అలవెన్సు బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇంజనీరింగ్ కార్మికులను రిస్క్, హెల్త్‌లో సమోదు చేయాలని కోరారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. క్లాప్ ఆటోడ్రైవర్లకు రూ.18,500లు వేతనం ఇవ్వాలన్నారు. ఈ నెల ఏడున జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వర్కర్సు యూనియన్ జిల్లా అధ్యక్షుడు కర్రి నాగేశ్వరరావు, యూనియన్ నాయకులు ధనాల దానయ్య, కొడమంచిలి బాబు తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ నేరస్తులను కఠినంగా శిక్షించాలి



కొవ్వుత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న యువనేత కొట్టువిశాల్, మహిళలు

తాడేపల్లిగూడెం అర్బన్ : మణిపూర్‌లో మహిళల పట్ల దారుణంగా ప్రవర్తించిన నేరస్తులను కఠినంగా శిక్షించాలని వైఎస్సార్ సీపీ తాడేపల్లిగూడెం నియోజకవర్గ యువనేత కొట్టు విశాల్ తెలిపారు. మణిపూర్ సంఘటనపై స్పందిస్తూ స్థానిక ఉపముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుంచి పోలీస్ ఐలాండ్ వరకు మంగళవారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా కొట్టు విశాల్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో ఎంతోమంది ముఖ్యమంత్రి మంత్రులు అధికారం చేపట్టినా మహిళల రక్షణకు ఎటువంటి చర్యలు చేపట్టలేదన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళలకు రక్షణ చట్టాలను తీసుకువచ్చారన్నారు. దిశ చట్టంతో రాష్ట్రంలో మహిళలు ధైర్యంగా ఉంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మహిళా కార్యకర్తలు, సభ్యులు పాల్గొన్నారు.

మణిపూర్‌పై ఉద్యమం బలోపేతం చేద్దాం

తాడేపల్లిగూడెం: సంఘపరివార్ విద్వేషపూరిత విక్రత రాజకీయ క్రీనీడలో భాగంగానే మణిపూర్‌లో కుకీ, నాగా ఆదివాసీలపై మారణకాండ జరిగిందన్నారు. మణిపూర్ ఘటనపై కులనిర్మూలన పోరాట సమితి రాష్ట్ర కమిటీలో భాగంగా ఇచ్చిన పిలుపుననుసరించి మంగళవారం కపర్ధీభవనంలో సమావేశంలో వక్తలు మాట్లాడుతూ అగ్రకులంగా చెలామణి అయ్యే మెయితీలను, ఎస్టీ జాబితాలో చేర్చాలని హైకోర్టు ఆదేశాలను నిరశిస్తూ ఆల్ ట్రిబల్ స్టూడెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మణిపూర్ రాజధాని ఇంపాల్‌లో జరిగిన శాంతియుత ర్యాలీపై మెయితీలు, ప్రభుత్వ సాయుధ సైన్యం, సంఘ పరివార్ శక్తులు కలిసి చేసిన మారణకాండలో వందలాది మంది చనిపోయారని, వేలాదిమంది నిరాశ్రయులయ్యారని , పదుల సంఖ్యలో మహిళలపై సామూహిక అత్యాచారాలు జరిగాయన్నారు. ఈ మారణకాండపై ప్రధాని మోదీ నోరు విప్పక పోవడం దారుణమన్నారు. కెఎన్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కె.కృష్ణ, జిల్లా అధ్యక్షుడు మెరిపో జాన్‌రాజు, పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేడంగి చిట్టిబాబు, ఐ.జేయుజాతీయ కార్యదర్శి దూసనపూడి సోమసుందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

తాడేపల్లిగూడెం రూరల్: ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని గృహ నిర్మాణ శాఖ ఏఈ వైవి.వెంకట్రావు అన్నారు. మంగళవారం మండలంలోని వెంకట్రావుపాలెం గ్రామంలో సర్పంచ్ ఎలిపే గాంధీ లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హౌసింగ్ ఏఈ వెంకట్రావు మాట్లాడారు. సర్పంచ్ ఎలిపే గాంధీ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ఉన్నత ఆశయంతో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని నిరుపేద లబ్ధిదారులు విజయవంతం చేయాలని కోరారు. అనంతరం గ్రామంలో నిర్మిస్తున్న జగనన్న కాలనీ ఇళ్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అంకం శ్రీరామకృష్ణ, వర్క్ ఇన్‌స్పెక్టర్ కె.నాగేశ్వరరావు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

'శ్రేష్ఠ'లో 24మందికి సీట్లు

తాడేపల్లిగూడెం రూరల్: ఎస్సీ విద్యార్థుల ఉన్నత విద్యాభ్యాసం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన శ్రేష్ఠ పథకానికి మండలంలోని పెదతాడేపల్లి డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ సాంఘీక, సంక్షేమ గురుకుల పాఠశాలకు చెందిన 75మంది అర్హత సాధించిన విషయం విదితమే. మొదటి రౌండ్‌లో 24మంది దేశంలోని పలు సీబీఎస్ఈ స్కూల్స్‌లో సీట్లు లభించాయని ప్రిన్సిపల్ బి.రాజారావు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం స్కూల్ ఆవరణలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ ఉపాధ్యాయుల కృషి, విద్యార్థుల పట్టుదల, తల్లిదండ్రుల ప్రోత్సాహం వెరసి ఈ విజయానికి నిదర్శనమన్నారు. అనంతరం ప్రిన్సిపల్ బి.రాజారావును విద్యార్థుల తల్లిదండ్రులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ ఆర్.శ్రీను, గౌరవాధ్యక్షుడు రవి జైన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ముర్రుపాలతో బిడ్డకు మేలు



అత్తిలి మండలం గుమ్మంపాడులో తల్లిపాల విశిష్టతపై మాట్లాడుతున్న సూపర్‌వైజర్ శ్రీదేవి

అత్తిలి: పుట్టిన బిడ్డకు ముర్రు పాలు పట్టించడం ఎంతో ఆరోగ్యదాయకమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎం శ్రీదేవి చెప్పారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా అత్తిలి మండలం గుమ్మంపాడు అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం తల్లుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీదేవి మాట్లాడుతూ తల్లిపాల ఆవశ్యకతను తెలియజేసేలా ఆగస్టు 1 నుంచి 7 వరకు వారోత్సావాలు నిర్వహిస్తున్నామన్నారు. ముర్రుపాలలో వ్యాధి నిరోధక శక్తి ఉంటుందని, బిడ్డ పుట్టిన నాటి నుంచి ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని సూచించారు. బిడ్డకు ఆరు నెలలు నిండిన వెంటనే అదనపు ఆహారాన్ని అలవాటు చేయాలన్నారు. కార్యక్రమంలో మహిళా సంరక్షణ కార్యదర్శి వి దయామణి, అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు పాల్గొన్నారు.

మండలంలో ముమ్మరంగా సార్వా నాట్లు



అత్తిలి మండలం బల్లిపాడులో నాట్లు వేస్తున్న దృశ్యం

అత్తిలి: మండలంలో సార్వానాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. అత్తిలి మండలంలో 14 వేల ఎకరాలకు గాను 50 శాతం ఎంటీయూ 1318 రకం నారుమడులు వేశారు. ఇప్పటి వరకు 4857 ఎకరాలలో నాట్లు పూర్తయ్యాయని మండల వ్యవసాయశాఖ అధికారి టీకే రాజేష్ చెప్పారు. స్థానిక కూలీలతో పాటుగ బెంగాలీ కూలీలు వరినాట్లు వేయడంతో సాగు పనులు సాఫీగా జరుగుతున్నాయి. ప్రస్తుతం సాగు పనులు వాతావరణం అనుకూలించడంతో ఒక పక్క వరినాట్లు వేయడం, మరో పక్క మురుగుదమ్ము పనులలో రైతాంగం నిమగ్నమైంది.

ఊడ్చినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు...

నారు తీయడానికి 7 రోజుల ముందు సెంటు నారుమడికి 160 గ్రాముల చొప్పున కార్బోఫ్యూరాన్ 3జీ గుళికలు ఇసుకలో కలిపి నీరు పలుచగా ఉంచి వేయాలి. దమ్ము చేసేటప్పుడు రెండవ సాలు, పంట దమ్ముకి మధ్య 10 రోజుల సమయం ఉండేలా చేసుకోవాలి. నాలుగు నుంచి 6 ఆకులు ఉన్న నారును ఉపయోగించి పైపైనే నాటాలి. ఊడ్చేటప్పుడు తక్కువనీరు ఉండేలా చూసుకోవాలి. నాట్లు వేసే సమయంలో ఆకు కొసలను త్రుంచి నాటడం ద్వారా ఆకు చివరన ఉండే కాండం తొలుచు పురుగు గుడ్లు ఉధృతిని తగ్గించుకోవచ్చు. ఎంటీయూ 1318 రకానికి ఎక్కువగా ఎరువులు వాడరాదు. నత్రజని ఎరువులను సిఫార్సు మేరకు మాత్రమే వాడాలి. బ్యాక్టీరియా ఆకుఎండు తెగులుపై రైతులుక అవగాహన పెంచుకుని తగు రీతిలో చర్యలు తీసుకోవాలి.

మద్యం మానసిక, శారీరక ఆరోగ్యానికి హానికరం



అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న సైకాలజిస్ట్ గంగాధర్‌రెడ్డి

తాడేపల్లిగూడెం రూరల్: మద్యం మానసిక, శారీరక ఆరోగ్యానికి హానికరమని సైకాలజిస్ట్ గంగాధర్‌రెడ్డి అన్నారు. దేవీ ఎడ్యుకేషనల్ సొసైటీ, మినిస్ట్రీ ఆఫ్ సోషల్ జస్టిస్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం తాడేపల్లిగూడెం పట్టణం పడాల మార్కెట్ యార్డులో ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గంగాధర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ మద్యానికి దూరంగా ఉండాలని సూచించారు. కౌన్సిలర్ శ్రీనివాస్ మాట్లాడుతూ దేవీ ఎడ్యుకేషనల్ సొసైటీ అందిస్తున్న సేవలను వివరించారు. మాతా అన్నపూర్ణ ఆటో ఓనర్స్, వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు ఎం.వీరాస్వామి, కార్యదర్శి టి.సుబ్బారావు, కోశాధికారి ఎస్.నాగేశ్వరరావు, దేవీ ఎడ్యుకేషనల్ సొసైటీ పీర్ ఎడ్యుకేటర్ ఎస్.కృష్ణ, భాను తదితరులు పాల్గొన్నారు.

6న మానవత జిల్లా చైర్మన్ ప్రమాణ స్వీకారోత్సవం

పెంటపాడు: ఆగస్టు 6న పెంటపాడు సంగంమేడ వద్ద మానవత జిల్లా సమావేశంతో పాటు, నూతన చైర్మన్ ప్రమాణస్వీకారోత్సవం ఘనంగా నిర్వహించనున్నట్లు పెంటపాడు మానవత సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. పెంటపాడుకు చెందిన తాడేపల్లి మోహనరావు జిల్లా అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేసే సభకు జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి, మానవత వ్యవస్థాపకులు ఎస్. రామచంద్రారెడ్డి, డీపీవో జీవీకే మల్లికార్జునరావు, భీమవరం ఆర్డీవో దాసి రాజు, గూడెం మున్సిపల్ కమీషనర్ ఎ. శామ్యూల్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. జిల్లా మానవత సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా పెంటపాడు సభ్యులు కోరారు.

బీసీ కమ్యూనిటీ హాల్‌పై టీడీపీ కుట్రలు దారుణం



వేల్పూరులో రిలే నిరాహార దీక్షలో మాట్లాడుతున్న చీకటిమిల్లి మంగరాజు

తణుకు టౌన్: వేల్పూరు బీసీ కులాలకు సంబంధించిన కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సంబంధించిన డబ్బులు చెల్లించకుండా టీడీపీ నాయకులు వ్యవస్థలను ఉపయోగించి అడ్డుకోవడం దారుణమని జిల్లా ఎస్సీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు, మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు చీకటిమిల్లి మంగరాజు అన్నారు. వేల్పూరులో బీసీ కులాలకు సంబంధించిన కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సంబంధించిన డబ్బులు విడుదల చేయాలని కోరుతూ తణుకు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ పరిశీలకుడు, రాష్ట్ర శెట్టిబలిజ సంఘం ఉపాధ్యక్షుడు జక్కంశెట్టి సత్య రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు మంగళవారం ఐదవ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా మంగరాజు మాట్లాడుతూ వేల్పూరు గ్రామంలోని బీసీల పట్ల టీడీపీ నాయకులు చేతిలో వివక్షతను నిరశిస్తూ దీక్షలు చేస్తుంటే టీడీపీ నాయకులు విమర్శించడం దారుణమన్నారు. మంగళవారం వేల్పూరు గ్రామంలో శిబిరం వద్దే ధర్నా నిర్వహించడం బీసీలను రెచ్చగొట్టడమేనన్నారు. నియోజకవర్గంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంఘాలు దీక్షలు చేస్తుంటే సిగ్గు పడకుండా టీడీపీ నేతలు బీసలను రెచ్చగొట్టేలా మాట్లాడటం దారుణమన్నారు. బీసీ వ్యక్తి కారుమూరి వెంకట నాగేశ్వరరావు మంత్రి కావడం, ఆయన సేవలు సమాజంలో చిరస్థాయిగా నిలిచిపోతాయనే భయంతోనే బీసీలకు అణచివేయాలనే ఆలోచన దుర్మార్గ చర్య అన్నారు. టీడీపీ నేతలు ఇప్పటికైనా కళ్లు తెరవాలని, మంత్రి కారుమూరి వివిధ రూపాలలో తీసుకొస్తున్న గ్రాంట్లను సద్వినియోగమయ్యేలా గ్రామాభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ డైరెక్టర్ మెహర్ అన్సారీ, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు బోడపాటి వీర్రాజు, గ్రామ కమిటీ అధ్యక్షుడు నున్న దుర్గా ప్రసాద్, తణుకు జెడ్పీటీసీ సభ్యురాలు ముళ్లపూడి అన్నపూర్ణ, ఎంపీపీ రుద్ర ధనరాజు, ఇరగవరం జెడ్పీటీసీ సభ్యుడు పంపన అంజిబాబు, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు అబీబుద్దీన్, తణుకు ఏఎంసీ చైర్మన్ నత్తా కృష్ణవేణి, అత్తిలి ఏఎంసీ చైర్మన్ భరణీ ప్రసాద్, మాజీ ఏఎంసీ చైర్మన్ ఉండవల్లి జానకి, వైస్ ఎంపీపీ ఐశెట్టి శేషుకుమారి, మహిళా అధ్యక్షురాలు చంద్రు శ్యామల, పట్టణ వైఎస్సార్‌సీపీ మంగెన సూర్య, అధ్యక్షుడు మండల వైఎస్సార్‌సీపీ ఉపాధ్యక్షుడు సరెళ్ల వీరతాత, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు జంగం ఆనందకుమార్, ఎస్సీ సెల్ నాయకులు తాడిపర్తి రాజశేఖర్, కత్తుల జస్పాల్, బర్రే శ్రీనివాస్, ఎంపీటీసీలు రెడ్డి హైమా, విజయ దుర్గ, వివిధ గ్రామాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
తాడేపల్లిగూడెం
90102 23729
90100 68395
63097 62918
తణుకు
90108 43311
90100 51493
Office mail : tpgadvt@gmail.com